# 2వ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ముసాయిదా జాబితా విడుదల

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్**



*నస్పూర్, ప్రభాతవార్త*

2వ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023లో భాగంగా ముసాయిదా విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా జాబితాపై సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 28వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా కొరకు భారత ఎన్నికల.....

2లో...


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 22 ఆగష్టు 2023 8 పేజీలు


# జిల్లాలో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే మళ్లీ టికెట్లు





*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సోమవారం ప్రకటించిన రాబోయే అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల జాబితాలో మంచిర్యాల జిల్లా సిట్టింగ్ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలు తమ బెర్తులను ఖారారు చేసుకున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకుంటున్నారు. చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి ఆశీస్సులతో పోటీ చేసి గెలుపొందారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వ విప్, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షునిగా నియామకమై జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, తిరుగులేని నాయకునిగా ఎదిగారు. చెన్నూరు నియోజకవర్గంలో తనదైన శైలిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతూ స్థానిక ప్రజల మన్ననలు పొందారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలుపొందితే మంత్రి పదవి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇతర పార్టీల నుండి బలమైన ఎమ్మెల్యే అభ్యర్థులు లేకపోవడంతో బాల్క సుమన్ గెలుపు దాదాపుగా ఖాయమైనట్లే... మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడిగా మంచి పేరు సంపాదించుకున్నారు. కొన్ని అనాలోచిన నిర్ణయాల వల్ల ప్రజల్లో పార్టీలో వ్యతిరేకత రావడంతో ఈసారి దివాకర్ రావుకు టికెట్ వస్తుందో లేదో అని నియోజకవర్గ ప్రజల్లో చర్చ సాగింది. కానీ అధినాయకత్వం ఆయన అనుభవం, వ్యక్తిగతంగా అవినీతి ఆరోపణలు లేకపోవడం, దివాకర్ రావుకు ప్రత్యామ్నాయంగా బిఆర్ఎస్‌లో మరో బలమైన నాయకుడు లేకపోవడం దివాకర్ రావు కలిసొచ్చిన అంశం.

వివరాలు 2లో..

# రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కి ప్రజలే బుద్ధి చెబుతారు



2లో...

- బిఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారిగా మారింది
- నిమ్మరసం ఇచ్చి మహేశ్వర్ రెడ్డి దీక్ష విరమింపజేసిన కేంద్రమంత్రి బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి...

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

నిర్మల్ జిల్లాలో వారం రోజులుగా బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా జివో 220కి వ్యతిరేకంగా స్థానిక ఎమ్మెల్యే ఇంద్రకరణన రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దీక్షను కేంద్రమంత్రి, రాష్ట్ర బిజేపి అధ్యక్షులు కిషన్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశాడు.

# జిల్లాలో లక్కీడ్రా ద్వారా 73 వైన్‌షాపుల కేటాయింపు

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



2లో...

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లా పరిధిలోని 73 మద్యం షాపులకు నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో లక్కీడ్రా పద్దతిన లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్‌లోగల పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన లక్కీడ్రా....

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**



4లో...

*నస్పూర్, ప్రభాతవార్త*

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి...



8లో...

# నాగోబా దర్శనానికి పోటెత్తిన జనం

- భక్తులతో కిక్కిరిసిన నాగోబా ఆలయం
- మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో వేడుకలు
- పోలీసులతో భారీ బందోబస్తు

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఆదివాసీ ఆరాధ్య దైవంగా భావించే నాగోబా దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. సోమవారం నాగుల పంచమి కావడంతో నాగోబా దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు పోటెత్తారు.

# మంచిర్యాల జిల్లాలో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే మళ్లీ టికెట్లు








మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసి అభ్యర్థులకు టికెట్‌లు ఇవ్వాలని బిసి సంఘాలు పలు మార్లు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, తీర్మాణాలు చేసినప్పటికి బిఆర్ఎస్ అధినాయకత్వం మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే వైపే మొగ్గు చూపారు. నడిపెల్లి విజిత్ రావు యువనాయకుడిగా పాదయాత్రతో నిత్యం ప్రజల్లో ఉంటూ ఈసారి తన తండ్రి రాజకీయ వారసుడిగా అరంగేట్రం చేద్దామని ఆలోచనతో శ్రమించినప్పటికీ పార్టీ అధికానాయత్వం మాత్రం అవకాశం కల్పించలేదు. కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయ కుడు ప్రేమ్ సాగర్ రావు ప్రత్యర్థిగా ఉండటంతో దివాకర్ రావు ఐదవసారి ఎమ్మెల్యేగా గెల వాలంటే మాత్రం క్షేత్రస్థాయిలో కష్టపడాల్సిందే. ఇక బెల్లంపల్లి ఎమ్మెల్యే ఈ మధ్య తరచూ వివాదాలతో వార్తల్లో నిలవడంతో టికెట్ దక్కడం కష్టమేనని అందరూ భావించారు. కానీ, అంచనాలను తారుమారు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి దుర్గం చిన్నయ్యకు అవకాశం ఇచ్చారు. ప్రజల్లో కొంత వ్యతిరేకత ఉన్నప్పటికీ ఇక్కడ బలమైన ప్రత్యర్థి లేకపోవడంతో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీ సిపిఐతో పొత్తులకు పోతే మాత్రం బెల్లంపల్లి టికెట్ సిపిఐకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాంగ్రెస్ నుండి ఎవరైనా ప్రజల మద్దతుత ఉన్న నాయకుడు బరిలో ఉంటే చిన్నయ్యకు కష్టాలు తప్పవు. ఏది ఏమైనప్పటికీ ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు మళ్లీ అసెంబ్లీకి వెళ్లే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి.

# బిఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారిగా మారింది

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వర్ రెడ్డితో పాటు నిర్మల్ జిల్లా యువత, రైతులు చేస్తున్న పోరాటం అభినందనీయం మీ కృషి కారణంగానే ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తగ్గింది. మిత్రుడు మహేశ్వర్ రెడ్డి ధైర్యంగా నిర్మల్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను ఎదిరించేందుకు అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నిర్మల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ భూమి ఎమ్మెల్యే కుటుంబసభ్యుల భూ వ్యాపారానికి కావాలా?

**ఇదేక్కడి న్యాయం...**

నిర్మల్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని కొన్ని రోజులు వెనక్కు తీసుకున్నట్లు నాటకాలాడి మళ్లీ ... తెరపైకి తీసుకొచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు వాళ్ల ప్రభుత్వం మరోసారి రాదని అర్థం కవడంతోనే ఆదరబాదరాగా ఈ జీవోను తీసుకొచ్చి ఆర్థికంగా లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రమంతా ఇదే సమస్య కొనసాగుతుంది. అధికార పార్టీ నాయకుల అక్రమ భూదందాలు కొనసాగుతున్నాయి. అసైన్డ్ భూములు, గ్రామ కమతాలు.. ఇలా ఖాళీ స్థలం కనబడితే కబ్జా చేస్తున్నారు. ధరణి పోర్టల్‌లో అక్రమంగా ఇలాంటి భూములను తమ ఖాతాలో వేసుకుంటున్నారు. ధరణి పోర్టల్ ప్రజలకు గుదిబండగా మారింది. ధరణి కారణంగా అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇవన్నీ కేసీఆర్ కుటుంబం చేసిన హత్యలే. కేసీఆర్ కుట్రపూరిత ఆలోచనలతోనే ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. నిర్మల్‌లో కూడా 260 ఎకరాల ప్రభుత్వ భూమిని మంత్రి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అమ్మేసిందా ప్రభుత్వమే చెప్పాలి. ఎవరి జాగీరని అమ్మారు. ఇదేమైనా నిజాం రాజ్యామా? ఇష్టారాజ్యాంగా అమ్మేస్తారా? వేలాది కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధిక ధరలకు బడా పారిశ్రామికవేత్తలకు అమ్మేస్తున్నారు. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ పేరుతో ఎలా రైతులకు అన్యాయం చేయాలనుకుంటే అన్నదాతలు ఎలా తిరగబడ్డారో మనం చూశాం నిర్మల్‌లోనూ మంత్రి కనుసన్నల్లో జరుగుతున్న అన్యాయాన్ని నిర్మల్ ప్రజలు ఎదిరించారు. రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ కంపెనీలుగా మార్చారు. తండ్రి కొడుకులు, బ్రోకర్లుగా మారి ఈ భూములను అమ్మేస్తున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్ తరాల కోసం భూములు అవసరం లేదా ? హైదరాబాద్‌లో రాంజీ గోండు పేరు మీద ట్రైబల్ మ్యూజియం కడతాం డబ్బులు ఇవ్వమంటే స్థలం ఇవ్వరు గిరిజనుల మీద రాంజీగోండు మీద సర్కారుకు ఎంత ప్రేమ ఉందంటే అది పావు ఎకరమే ఇతర ప్రభుత్వాలు గిరిజన మ్యూజియంలకు 15 నుంచి 20 ఎకరాలు ఇస్తుంటే ఇక్కడ మాత్రం పట్టించుకోలేదు. అదే సమయంలో ప్రభుత్వ భూములను వేలకోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారు. భూమి కనబడితే గులాబీ మాఫియా గద్దలాగా ఈ భూమిని తన్నుకుపోతున్నారు. గతంలో చాలా ప్రభుత్వాలు చూశాం కానీ ఇలా మాఫియాలను ప్రోత్సాహించే పార్టీలను మాత్రం ఎప్పుడూ చూడలేదని అన్నారు. ఏ తెలంగాణ కోసమైతే వివిధ వర్గాల ఏకమై పోరాడి తెలంగాణ సాధించు కున్నామో ఆ తెలంగాణ కలలు నెరవేరు తున్నాయా? ఆ తెలంగాణ ఎవరి పాలైంది? ప్రశాంతంగా ఉన్న నిర్మల్ గడ్డ మీద ఈ అక్రమాలను, అరాచకాలను ప్రోత్సహిస్తున్నారు. ఇక్కడి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం దీనికి నిర్మల్ ప్రజలు లాగి చెంపదెబ్బ కొట్టినట్లుగా చేశారు. ఈ ప్రభుత్వం కోరలు పీకారని తెలిపారు. ఇవాళ ఇక్కడ న్యాయం గెలవాలి, ధర్మం గెలవాలి, నీతి గెలవాలి, నిర్మల్ ప్రజాపోరాటం గెలవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ 9 ఏళ్లుగా దోపిడి చేస్తుంది. అది సరిపోవడం లేదని, మరోసారి అధికారం కావాలని చూస్తుంది. ఈ ప్రయత్నాన్ని, నిర్మల్ జిల్లా ప్రజానీకం,తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలి. ఇక్కడి ప్రజలు చైతన్యవంతమైన ప్రజలు మొదటినుంచి రాంజీ గోండు, కొమురం భీం పోరాటం ఈ ప్రాంత ప్రజలకు స్ఫూర్తి నయా నిజాం కేసీఆర్‌పై పోరాటం చేసేందుకు మనమంతా కలిసి పనిచేద్దాం ఇలాంటి వ్యక్తులు, ఇలాంటి పార్టీలు అధికారంలోకి వస్తే ప్రభుత్వ,ప్రైవేట్ గిరిజన, పోడు భూములుండవు. వాలన్నింటిని దోపిడి చేసి గుండాయిజంతో మన నోర్లు మూయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇచ్చిన ఏ హామీని కేసీఆర్ సర్కారు అమలు చేయలేదు రైతు రుణమాఫీ ఇవాళ గుదిబండగా మారింది. వడ్డీ కాస్త, చక్రవడ్డీ, బారువడ్డీ పెరిగి.. రైతుల నడ్డీ విరుగుతుంది. తళితులు, గిరిజనులు, బీసీలకు రావాల్సిన సబ్-ప్లాన్ ఎక్కడకు పోయింది. కులాల పేర్లమీద ఏర్పడిన కార్పొరేషన్లు పనిచేస్తున్నాయా? అని ప్రశ్నించాడు. రైతు భరోసా కార్యక్రమాలు త్వరలో ఏర్పాటు చేస్తాం తెలంగాణ రైతాంగానికి ఏం చేస్తామో తెలియజేస్తాం. నిర్మలన రైతులు, బిజేపి కార్యకర్తలు, నాయకుల మీద అన్యాయంగా ఎందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం లాఠీచార్జ్ చేస్తున్నారని అడుగుతున్నాను. వారికి పోయే కాలం వచ్చినచంది కాబట్టే ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు. పోలీసులు అధికారులారా ఖబర్దార్.. మీ బాధ్యతలను లక్ష్మన రేఖకు లోబడి నిర్వహించండి. అంతే తప్ప కొన్ని చోట్ల బిఆర్ఎస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. మీరు ఇలానే వ్యవహరిస్తే భవిష్యత్తులో ఇబ్బంది పడాల్సి వస్తుంది. 73శాతం ప్రజలు కేసీఆర్ అవినీతి, అక్రమ, కుటుంబ పాలన పోవాలని కోరుకుంటున్నారు. ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. ప్రజల శక్తి ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ముందు మీ మాఫియా నిలబడదు... ప్రజలదే అంతిమ విజయం వాళ్లే దేవుళ్లు... సేవాలాల్ మహరాజ్ వారసత్వం మనది.. రాంజీ గోండు, కొమురం భీమ్ ధైర్యం మనది... రాణి రుద్రమదేవి వారసత్వం మనది.. క్రూరమైన నిజాం రాజును పాతరేసిన చరిత్ర మనది... రానున్న రోజుల్లో బిజేపి ప్రభుత్వం రావడం ఖయం. ఒక్క సీటుకూడా లేని త్రిపురలో బిజేపి వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది. బిఆర్ఎస్ కంచుకోటల్లో కమలం జెండా ఎగిరింది. దుబ్బాక,హుజురాబాద్ ఎన్నికల్లో డబ్బులు పంచినా.. బిజేపియే గెలిచింది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ 4 నుంచి 48 సీట్లతో బిజేపికి ప్రజలు పట్టంగట్టారు. రానున్న రోజుల్లో బిజేపికి రాష్ట్రంలోనూ అధికారంలోకి తీసుకొస్తారు. అందులో సందేహం లేదు. అందరూ ధైర్యంగా ముందుకెళ్లాలని, అవినీతి పై పోరాటం సాగించాలని ఆయన ధైర్యం చెప్పారు.





## జిల్లాలో లక్కీడ్రా ద్వారా 73

# వైన్‌షాపుల కేటాయింపు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :** జిల్లా పరిధిలోని 73 మద్యం షాపులకు నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో లక్కీ డ్రా పద్ధతిన లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్‌లోగల పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన లక్కీడ్రా కార్యక్రమంలో జిల్లా మద్యనిషేధ, అబ్కారీ అధికారి కె.నంద గోపాల్, సిఐ నరేందర్‌తో కలిసి పాల్గొని డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటాయించిన 73 మద్యం షాపులకు నిర్వహించిన టెండర్ ప్రక్రియ కొరకు ఈ నెల 4 నుంచి 18వ తేదీ వరకు 2వేల 242 దరఖాస్తుల ద్వారా 44.84 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని తెలిపారు. 73 మద్యం షాపులలో 398 మంది మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు రాగా 15 మంది మహిళలు లాటరీ ద్వారా ఎంపికయ్యారని, 73 మద్యం రిటైల్ షాపులకు గాను 1/6 ఇన్‌స్టాల్‌మెంట్ ద్వారా 6.88 కోట్ల రుసుము ఆదాయంగా సమకూరిందని, 2023-25 సంవత్సరానికిగాను మొత్తం 51.72 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 2వ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ

# ముసాయిదా జాబితా విడుదల

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :** 2వ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023లో భాగంగా ముసాయిదా విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా జాబితాపై సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 28వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా కొరకు భారత ఎన్నికల సంఘం అనుమతి పొందిన అనంతరం 4వ తేదీన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొరకు ఫారం-6 వినియోగించాలని, ఫారం-7 ద్వారా ఓటరు జాబితాలో పేరు తొలగింపు నకు, మరణ ధృవీకరణ పత్రాన్ని ఫారం-7తో జత చేయవలసి ఉంటుందని, ఫారం-8 ద్వారా ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో నివాసం మార్పు, నమోదు చేసిన వివరాల సవరణ, నూతన ఓటరు ఫోటో గుర్తింపు కార్డు జారీ కొరకు వైకల్యం ఉన్న వ్యక్తిగా/ఓటరు గుర్తించడానికి అభ్యర్థన వంటి అంశాలకు వినియోగించాలని తెలిపారు. ఫారం-6బి ద్వారా ప్రస్తుతం ఓటరుగా నమోదైన వారు ఓటరు జాబితాలో వారు పేరు నమోదు ను ధృవీకరించుకొనుటకు వారి ఆధార్ నంబర్‌ను తెలియ జేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో కొత్తగా ఓటరుగా నమోదుకు, ఓటరు వివరాల సవరణకు సంబంధించిన దరఖాస్తు ఫారం-6,7,8ను ఆన్‌లైన్ విధానంలో ఎన్నికల సంఘానికి, ఓటర్ల నమోదు అధికారికి సమర్పించవచ్చని తెలిపారు. వెబ్‌సైట్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు సమర్పించవచ్చని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# మరోసారి ఎమ్మెల్యే టికెట్ వరించిన అభ్యర్థులు వీరే

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**ముధోల్ నియోజకవర్గ గ్రాఫ్..** ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి..మాజీ మంత్రి గడ్డన్న కాక కుమారుడు, ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి ఆగష్టు 6న భైంసా మండలం దేగాం గ్రామంలో జన్మించారు. తల్లి రాజమ్మ, తండ్రి గడ్డెన్న (మాజీమంత్రి) భార్య : లక్ష్మి సంతానం : ఒక కుమారుడు విఠల్‌రెడ్డి ఉస్మా నియా యూని వర్సి టీలో ఎల్.ఎల్.బి పూర్తిచేసి 20 ఏళ్లపాటు భైంసాలో న్యాయవాదిగా పనిచేశారు. రాజకీయం : 2006-2008, 2010-2013 మధ్యకాలంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌గా పనిచేశారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి బీజేపీ అభ్యర్థి రమాదేవిపై 14 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారకు. 2014 ఆగష్టులో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 ముందస్తు ఎన్నికల్లో టీఆర్ఎస్ టికెట్లు పొంది రెండోసారి బీజేపీ అభ్యర్థి రమాదేవిపై 43 వేల ఓట్ల ఆధిక్యంతో ఎమ్మెల్యేగా గెలిచారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ టికెట్ పొందారు.



**ఖానాపూర్ నియోజకవర్గం...**

పేరు : భుక్యా జాన్సన్ నాయక్ పుట్టిన తేది : 06-06-1976 విద్యార్హతలు : నిజాం కళాశాల నుంచి జెనెటిక్స్ విభాగం నుంచి డిగ్రీ, ఉస్మానియా యూని వర్సిటీ నుంచి కంప్యూ టర్ అప్లికేష న్స్‌లో పీజీ డిప్లోమా తండ్రి పేరు : భుక్యా శామ్యుల్ నాయక్ తల్లిపేరు : కేస్లిబాయిభార్య పేరు : భుక్యా జయలక్ష్మిపుట్టిన స్థలం : తిమ్మాపూర్ తండా, ఇబ్రహీంపట్నం, మండలం జగిత్యాల జిల్లా (ఉమ్మడి కరీంనగర్ జిల్లా)సెల్ నంబర్ : 9154877777



**నిర్మల్ నియోజకవర్గం...**

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
పేరు : అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
తండ్రిపేరు : లేట్ అల్లోల నారాయణరెడ్డి
పుట్టిన తేది : 16.02.1949
వయస్సు 74 సంవత్సరాలు
చదువు : బికామ్ ఎల్ఎల్‌బి
భార్యపేరు : అల్లోల విజయలక్ష్మి,
కుమారుడు : అల్లోల గౌతంరెడ్డి, ఒక కుమార్తె
కాంటాక్ట్ : 08734- 242288,
మొబైల్ 9848024246
రాజకీయ ప్రవేశం : 1987 ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గం



1987-91 జిల్లా పరిషత్ చైర్మెన్‌గా ఎన్నికయ్యారు
1991-96 ఎంపిగా లోక్‌సభ స్థానానికి ఎన్నికయ్యారు
1990-04 ఎమ్మె ల్యేగా ఎన్నికయ్యారు.
2004-08 ఎమ్మె ల్యేగా ఎన్నికయ్యారు
2008-09 బై ఎలక్షన్‌లో ఎంపిగా ఎన్నికయ్యారు. 2018 ఎన్నికల్లో ఎమ్మె ల్యేగా గెలిచారకు. 2014-2023 మధ్యన రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రిగా ఎన్నికై ప్రస్తు తం కొనసాగుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా టీఆర్ఎస్ నుంచి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిలువగా, బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి కూచాడి శ్రీహరిరావులు బరిలో నిలిచారు. వీరిరువురి మధ్యన త్రిముఖ పోటీ నెలకొంటుంది. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితుల్లో మంత్రి ఇంద్రక రణ్‌రెడ్డికి ఇటు మహేశ్వర్‌రెడ్డి, కూచాడి శ్రీహిరా వులు గట్టి పోటీ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి మధ్యన పోటాపోటీ సాగగా, వీరిరువరి పోటీలో మధ్యన బీజేపీ, టీఆర్ఎస్ ఓట్లను కాంగ్రెస్ పార్టీ చీల్చబోతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఖానాపూర్ ఎమ్మెల్యేగా పోటీలో నిలబడత

### - అజ్మీర రేఖాశ్యామ్ నాయక్

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



సోమవారం రోజున బీఆర్ఎస్ ప్రభుత్వం ఖానాపూర్ నియోజకవర్గం అభ్యర్థిగా భుక్యా జాన్సన్ నాయక్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రకటన అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ నివాసంలో తన అనుచరులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. వచ్చే ఎన్నికల్లో తన అభిమానుల కోరిక మేరకు తప్పనిసరిగా ఖానాపూర్ ఎమ్మెల్యే పోటీలో నిలబడి గెలుస్తానని రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. త్వరలోనే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి ఏ పార్టీ నుంచి నిలబడతాను అనే విషయాలు తెలియజేస్తానన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ కిరణ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గానికి చెందిన డాక్టర్ కిరణ్ కుమార్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకున్నారు. డాక్టర్ కిరణ్ కుమార్‌తో పాటు ఆయన అనుచరగణం చేరింది. గత కొంతకాలంగా ముధోల్ నియోజకవర్గంలో సామాజిక , ప్రజాసేవలు చేసిమంచి పేరు తెచ్చుకున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో ముధోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను, అప్పటి కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి పార్టీని పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే భారీ ర్యాలీతో ముధోల్ నియోజకవర్గానికి వస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## తలసాని శ్రీనివాస్ క్షమాపణలు చెప్పాలి

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండల కేంద్రంలోని భైంసా - నిజామాబాద్ జాతీయ రహదారిపై సోమవారం బంజారా సంఘం ఆధ్వర్యంలో నాయకులు, భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్‌బాబు అభిమానులు, గిరిజనులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. రాజేష్‌బాబుపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేయి చేసుకోవడంపై మండిపడ్డారు. సాయంత్రం వరకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సాయంత్రం వరకు క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## వైభవంగా నాగపంచమి వేడుకలు

### ... భక్తులతో కిటకిటాడిన శివాలయాలు

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



శ్రాణమాసం మొదటి సోమవారంతో పాటు నాగపంచమి తోడవడంతో మండల వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎటు చూసినా భక్తులు కోలాహాలంగా నాగదేవత విగ్రహాలకు పూజలు చేశారు. పట్టలో పాలు పోసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోశారు. ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో మొదటి సోమవారం కావడంతో ఉదయం నుండే భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, పాలు, పండ్లు, పసుపు, కుంకుమమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా నాగ పంచమి కావడంతో భక్తులు నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. అదే విధంగా పట్టణంలోని సర్‌సిల్క్ రాంమందిర్‌తో పాటు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

నిర్మల్ వార్త

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు కొత్త వస్త్రాలు ధరించి గ్రామ సమీపంలో గల పుట్టలలో పాలుపోసి నాగదేవతకు ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తమ సోదరుల కళ్లను పాలతో కడిగి నిండు నూరెళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. గ్రామాల్లోని ఆలయాల్లో నాగులపంచమిని పురస్కరించుకుని భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక పురాతన ఆలయమైన శ్రీ జఠాశంకర ఆలయం, శ్రీపశుపతినాథ్ శివాలయంలో పూజలు నిర్వహించేందుకు భక్తులు తరలివచ్చారు.

## డ్రైనేజీ పనులకు భూమిపూజ

*ముధోల్, ప్రభాతవార్త :*



లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్‌లో జిల్లా పరిషత్ నిధులు రూ.2 లక్షలతో మంజూరైన డ్రైనేజీ పనులకు సోమవారం ప్రజాప్రతినిధులు భూమిపూజ చేసి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌లు నరేంధర్‌రెడ్డి, కపిల్, భీంరావు పటేల్, ఫ్యాక్స్ డైరెక్టర్ సుధీర్‌రఎడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కడెం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

*కడెం, ప్రభాతవార్త :*



ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అనుచరులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఖానాపూర్ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భుక్యా జాన్సన్ నాయక్ పేరును సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీంతో కడెం మండల వ్యాప్తంగా, లింగాపూర్ గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాదాసు నగేష్, ఉప సర్పంచ్ కుమ్మరి రంజిత్, కోల శ్రీనివాస్, కసుల రాజేష్, కలకుంట్ల నరేష్, నీరటి రాజేంధర్, దమ్మ సురేష్; తెలంగాణ రాజేంధర్, తరి రమేష్, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ మృతి సింగరేణి శ్రామిక వర్గానికి తీరని లోటు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

విప్లవ కవి ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణం సింగరేణి శ్రామిక వర్గానికి తీరని లోటని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో జరిగిన గద్దర్, భారత్ బచావో రాష్ట్ర చైర్మన్ సీ యాసత్ పత్రికా ఎడిటర్ జహిరుద్దీన్ అలీఖాన్‌లు సంతాపసభ నిర్వహించారు. సంతాప సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సంతాప సభకు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడిసెల శ్రీహరి అధ్యక్షత వహించారు. ప్రజా సంఘాలు మేదావులు కార్మికులు హాజరూ నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య మాట్లాడుతూ తానయగాల ద్వారా ఏర్పడ్డ తెలంగాణలో దొరల రాజ్యం



కొనసాగుతుందని ప్రజాస్వామిక తెలంగాణ కోసం గద్దర్ అనేక పోరాటాలు నిర్వహించారని ఆయన తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలో గద్దర్‌కు ఎంతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని ఈ ప్రాంతంలో విప్లవోద్యమం బీజం పోయడానికి కారకుడన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణకు ఓపెన్ కాస్ట్‌లకు వ్యతిరేకంగా గద్దర్ ఉద్యమించారని అన్నారు. ఈ సమావేశంలో ప్రజకళామండలి జిల్లా కన్వీనర్ ఆడెపు సమ్మయ్య, తెలంగాణ ధూమ్ ధాం కళాకారుడు అంతడుపుల నాగరాజు, తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్ సింగ్, దళిత సంఘాల నాయకులు చిలకరాజ నర్సు మాస మురళి, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు చినరాజం, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎల్తూరి శంకర్, మాసం మురళీ టిఎస్‌యూఎస్ నాయకులు దాసరి జానర్ధన్, వి.రవి, ఈ శ్రీధర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రగిరి శంకర్, దళిత హక్కుల నాయకులు పెద్ద ఎత్తున యువ కార్మికులు రైతులు విద్యార్థులు యువకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి

**-జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

నస్పూర్, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి సురేష్‌లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం గుండ్ల సోమవారం గ్రామానికి చెందిన కుమ్మరి యశోద తమ కుటుంబం గత 75 సంవత్సరాలుగా గ్రామ శివారులో భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామానికి చెందిన కోరాల మహేష్ తనకు చెందిన పంట పొలం భూమిలోకి మురికి కాలువ నీరు రావడం వల్ల గత రెండు సంవత్సరాలుగా పంట సాగు చేయలేకపోతున్నాని, మురుగు కాలువను నిర్మించి తనను ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులు హాజీపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిఈఓ రేషన్ డీలర్‌డా కూడా వ్యవహరిస్తున్నాడని, ఈ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సంజీవయ్య కాలనీకి చెందిన సిర్ర నర్సయ్య తమకు గర్మిళ్ల గ్రామం నందు ఉన్న భూమిలో ఇతరులు ఇల్లు నిర్మించుకుంటున్నారని, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కందుల జయ తన భర్తకు చెందిన రైతు భీమా డబ్బులను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన సబ్బని



రాజేశం తన తండ్రి పేరిట గ్రామ శివారు నందు వ్యవసాయ భూమి ఉందని, ఇట్టి భూమిని అర్హులైన వారసులందరికి పంపకాలు జరిగే వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగకుండా నిలుపుదల చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన సైదల ముత్తయ్య తన తాత నుండి సుంకరిగా వస్తున్న పనిని తాము చేసుకుంటున్నామని, ప్రస్తుతం ఇట్టి ఉద్యోగాన్ని తన సోదరుడు తన కుమారుడి పేరిట మార్చేందుకు యత్నిస్తున్నారని, ఇట్టి నియామకాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీ నగర్‌కు చెందిన కనుమల్ల నర్సయ్య తాను గతంలో కొనుగోలు చేసిన భూమిలో రేకుల ఇల్లు నిర్మించుకొని నివసించానని, ప్రస్తుతం కట్టి ఇంటిని తీసివేసి భవన నిర్మాణం చేయుచుండగా కొంతమంది కక్షతో ఇట్టి నిర్మాణాన్ని నిలుపుదల చేశారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన గొడిసెల రాజేశ్వరి తన పేరిట గల పట్టా భూమిని ధరణి పోర్టల్‌లో నోషనల్ ఖాతాలో నమోదు చేశారని, సవరించాలని కోరుతూ మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నానని, ఇట్టి తప్పిదాన్ని సవరించి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని వేంపల్లికి చెందిన దోదుల సత్తమ్మ తన కొడుకులు, భర్త కలిసి తనను ఇంటి నుంచి గెంటివేసారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కె.శ్రీనివాస్ నిరుద్యోగి అయిన తనకు సమీకృత కలెక్టరేట్ వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఉపాధి కొరకు రేకుల షెడ్డు నిర్మించుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హక్కు గల భూమిని మండల తహసిల్దార్ బస్సు డిపోకు ఇవ్వాలని, వేరే చోట భూమిని కేటాయిస్తామని చెప్పగా మేము మా భూమిని ఇచ్చామని, వారు ఇచ్చిన భూమిలోకి వెళితే భూ యజమానులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఈ విషయమై మేము కోర్టులో దావా వేసామని, దావా పూర్తి అయ్యేవరకు అట్టి భూమిలో ఎలాంటి పనులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ.మనోహర్

మందమర్రి, ప్రభాతవార్త





మందమర్రి జియం కార్యాలయంలో ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ.మనోహర్ మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛలిచ్చి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మందమర్రి ఏరియా ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మందమర్రి ఏరియాలోని గనుల ఓసీపీల స్థితిగతులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జియంకి వివరించడం జరిగింది. అనంతరం జియం మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాన్ని అందరమూ కలిసికట్టుగా పని చేస్తే ఉత్పత్తి ఉత్పాదకత సాధించడంలో ఎలాంటి కష్టమైనా పని కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీయం రాజేశ్వర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు పైడిశ్వర్, ఏఎస్‌వో రవీందర్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఆర్కె ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, శాంతిఖని ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ ప్రసాద్, డిజీయం, ఐఈడిడి జియం రాజన్న, డీజీయం సివిల్ శ్రీనివాసులు, ఇంచారీకజ పర్సనల్ మేనేజర్ మైత్రేయ బందు, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజకవర్గం అభ్యర్థిగా బాల్కసుమన్

**-ముఖ్యమంత్రి కేసిఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ప్రభుత్వ విప్ చూన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కి చెన్నూర్ నియోజకవర్గం నుంచి రెండవసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేసిఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ బానసంచ కాల్చి సంబరాలు జరుపుకున్న పట్టణ నాయకులు, కార్యకర్తలు.

## డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

డెమోక్రసీ టీచర్స్ ఫెడరేషన్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా శాఖ తరపున స్థానిక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల కాగజ్‌నగర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్‌ఎసి ఏర్పాటు చేయడంతో పాటు 317 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటీఎఫ్ జిల్లా కన్వీనర్ దుర్గం విస్తారు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా శాఖ కో కన్వీనర్లు యం. ధర్మయ్య, పి. నాందేవ్, తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా జాన్సన్ నాయక్‌వైపే మొగ్గు చూపిన బిఆర్ఎస్ అధిష్టానం

**-భూక్యా జాన్సన్ నాయక్ అభిమానుల సంబరాలు**

**-ఖానాపూర్ టికెట్ భూక్యా జాన్సన్ నాయక్‌కే**

జన్నారం, ప్రభాతవార్త

గత మూడు నెలల నుండి టికెట్ ఎవరిని వర్తిస్తుందో అని ఉత్కంఠ రేపిన ఖానాపూర్ ఎమ్మెల్యే స్థానం చివరికి కెటిఆర్ మిత్రుడు బూక్యా జాన్సన్ నాయక్‌కే దక్కింది. దాంతో బూక్యా జాన్సన్ నాయక్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. నేడు ప్రకటించిన బిఆరఎస్ మొదటి విడత అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో ఖానాపూర్ నియోజకవర్గం అభ్యర్థిగా కేటిఆర్ మిత్రుడు భూక్యా జాన్సన్ నాయక్‌కే అధిష్టానము జై కొట్టింది. గత కొన్ని రోజుల నుండి నియోజకవర్గంలో టికెట్ ప్రస్తుత ఎమ్మెల్యే,



రేఖానాయక్‌కు భూక్యా జాన్సన్ నాయక్‌కు మధ్య పోటి పోటీగా ఉండే నేడు ప్రకటించిన అభ్యర్థుల జాబితాతో ఫుల్‌స్టాప్ పడింది. దీంతో జన్నారంలో భూక్యా జాన్సన్ సేన నాయకులు ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో జన్నారం ఎమ్‌పిపి మాదాడి సరోజన రవీంద్రరావు అధ్యక్షతన భూక్యా జాన్సన్ నాయక్‌కు టికెట్ రావడంతో సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ముందుగా పట్టణంలో అండేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం పట్టణంలో జన్నారం బస్టాండ్ నుండి మందపల్లి స్టేజి వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదాడి సరోజన రవీంద్రరావు, ఫజల్ ఖాన్, జక్కుల సురేష్, కెవి నరసింహులు, వెంకటేష్, సిద్దార్థ, రమేష్, నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబరాలు

## - ఎమ్మెల్యే జోగురామన్నతో సంతోషాన్ని పంచుకున్న కార్యకర్తలు



**ఆదిలాబాద్,ప్రభాతవార్త:**
వరసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఘన విజయాలు సాధించి, ఆదిలాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఎమ్మెల్యే జోగురామన్నకే బీఆర్ఎస్ పార్టీ టికెట్ దక్కింది. సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించగా, ఊహించిన విధంగానే జోగురామన్న టికెట్ దక్కించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నేతలు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు. టపాసులు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్ మాట్లాడారు. అనునిత్యం ప్రజల ఇక్కట్లను పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే జోగురామన్న కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పార్టీ పట్టణ అధ్యక్షా, ప్రధాన కార్యదర్శులు అలాల్ అజయ్, సాజిదోద్దీన్ , ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడ్డ జైనథ్ సర్వసభ్య సమావేశం



**జైనథ్, ప్రభాతవార్త:**
జైనథ్‌లో గల రైతు వేదిక భవనంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన జైనథ్ మండల సర్వసభ్య సమావేశం కోరం లేక సోమవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీఓ గజానంద్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో ఎంపీపీ ఏం గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డిలు హాజరు కాగా 1/3 వంతు మెజారిటీ ఎంపీటీసీలు హాజరు కాక పోవడంతో సభను వాయిదా వేశామని ఎంపీడీఓ తెలిపారు. తదుపరి నిర్వహించే జైనథ్ మండల సర్వసభ్య సమావేశం తేదీని తెలియజేస్తామని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## అనిల్ జాదవ్ అభిమానులు సంబరాలు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
సీఎం కేసీఆర్ మధ్యాహ్నం ప్రకటించిన ఎమ్మెల్యేల లిస్టులో బోథ్ నియోజక వర్గానికి నూతన అభ్యర్థిగా నేరడిగొండ జడ్పీటీసీగా పని చేస్తున్న అనిల్ జాదవ్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటాయించడంతో తలమడుగు మండల కేంద్రంతో పాటు బరంపూర్, సుంకిడి గ్రామాలలో మండల సీనియర్ నాయకులు పిడుగు సంజీవరెడ్డి, ముడుపు కేదరేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు తోడుగా ఉండి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పిడుగు సంజీవరెడ్డి, ముడుపు కేదారేశ్వర్, తలమడుగు సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, రవి, అభిరామ్‌రెడ్డి పొచ్చన్న, శ్రీకాంత్, రమకాంత్, రంజిత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నకే బీఆర్ఎస్ పార్టీ టికెట్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ జిల్లాను అన్ని విధాల అభివృద్ధికి కృషి చేసిన జోగురామన్న ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామానికి చెందినవారు. జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామంలో 1961 జులై 4వ తేదీన ఆశన్న-భోజన్న దంపతులకు పుట్టిన కుమారుడు. ఈయన చిన్న స్థాయి నుంచి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా పని చేసి ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులుగా టీడీపీ తరపున గెలుపొందారు. వరుసగా మూడుసార్లు గెలుపొందారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పని చేసి ఈ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ తరపు నుంచి ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.

## బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ నూతన ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ జాదవ్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
బోథ్ నియోజక వర్గానికి బీఆర్ఎస్ పార్టీ నూతన ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ జాదవ్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించారు.

పేరు: అనిల్ జాదవ్
తండ్రిపేరు : రామారావు జాదవ్
తల్లిపేరు : యశోద
సతీమణి: హరిప్రియ
కుమారులు : ఆర్యన్, అర్జున్
గ్రామం : రాజురా
మండలం : నేరడిగొండ
ప్రస్తుతం నేరడిగొండ జడ్పీటీసీగా పని చేస్తున్నారు.

## ఘనంగా నాగుల పంచమి



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని నాగుల పంచమి సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలోని నాగుల పంచమిని ఎంతో ఘనంగా నిర్వహించారు. సోమవారం గ్రామస్తులందరూ పిల్లాపాపలతో గ్రామంలోని పుట్ట వద్దకు వెళ్లి పుట్టలో పాలు పోసి అందరూ చల్లగా ఉండాలని దీవెనలు తీసుకొని పుట్ట చెట్టు వద్ద ప్రదర్శనలు చేశారు.

## నేరడిగొండలో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు, జడ్పీటీసీ అనిల్ జాదవ్‌కు బోథ్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. గత ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బోథ్ నియోజక వర్గం నుంచి పోటీ చేసి 28వేల ఓట్లు సాధించారు. బోథ్ నియోజక వర్గం నుంచి తమకు తాముగా అనిల్ జాదవ్‌ని నిర్ణయించిన కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని అనిల్ జాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన అభిమానులు అనిల్ జాదవ్ జిందాబాద్... కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ టపాసులు పేల్చారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డాక్టర్ జహీర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానాక్‌సింగ్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, రాథోడ్ సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ కిషోర్; గాజుల సాయి, శ్రీకాంత్ ముదిరాజ్,సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## బోథ్ నియోజక వర్గం బీఆర్ఎస్ నూతన ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ జాదవ్

**బోథ్, ప్రభాతవార్త:**
బోథ్ నియోజక వర్గం నూతన ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ జాదవ్ ఎంపికయ్యారు. సోమవారం జరిగిన బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఈసారి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో అనిల్ జాదవ్ పేరు ఖరారై బోథ్ నియోజక వర్గం టికెట్ దక్కించుకున్నారు. పల్లె పల్లె కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

## రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తికి రక్తదానం



**బేల, ప్రభాతవార్త:**
మండలంలోని కాప్సి గ్రామానికి చెందిన వైద్య గంభీర్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధి వల్ల రక్తహీనతతో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు బాధితున్ని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే వైద్యులు పరీక్షించి బాధితునికి రక్తహీనత ఉందని, వెంటనే ఓ పాజిటివ్ రక్తం అవసరమని సూచించారు. ఈక్రమంలో స్థానికులు సాయంతో బాధితుని కుటుంబ సభ్యులు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డిని సంప్రదించారు. దీనికి వెంటనే స్పందించిన ఆయన సోమవారం రక్తం ఇచ్చే దాతలు ఎవరు అందుబాటులో లేక పోవడంతో తానే స్వయంగా బాధితునికి అవసరమైన ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో బాధితునికి అవసరమైన రక్తాన్ని అందించడంతో వైద్యులు వెంటనే వైద్య గంభీర్‌కు చికిత్సను అందించారు. అటూ రక్తం దానం చేసిన సామ రూపేష్‌రెడ్డిని వైద్యులు అభినందించగా, కుటుంబ సభ్యులు వైద్య దినేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు



**బేల, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ ఎమ్మెల్యేను సోమవారం మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం ప్రమోద్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వట్టిపల్లి చంద్రశేఖర్, శంషాబాద్ సర్పంచ్ విపీనణ్ కోడె, నాయకులు దీపక్‌గౌడ్, సాదిక్, కోప్షన్ మెంబర్ తస్బీర్‌ఖాన్ కలిసి జోగురామన్న మరోసారి ఎమ్మెల్యే టికెట్ వచ్చిన శుభ సందర్భంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛానందించి మిఠాయిని తినిపించారు.

## గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి

### -గిమ్మ పీహెచ్‌సీ డాక్టర్ సుచల



**జైనథ్, ప్రభాతవార్త:**
గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని గిమ్మ పీహెచ్‌సీ డాక్టర్ సుచల అన్నారు. జైనథ్ మండలంలోని గిమ్మ పీహెచ్‌సీలో సోమవారం గర్భిణులు ఇతర రోగులకు అవగాహన సదుస్సు నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఈఓ అనిత, ఎంఎల్‌హెచ్‌పి రేష్మ, ఏఎన్ఎం జ్యోతిలతో పాటు ఆయా గ్రామాల గర్భిణులు, రోగులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మండల బీఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు



**జైనథ్,ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ నియోజక వర్గానికి మరోసారి ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నకు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ఆదిలాబాద్ సీటును కేటాయించారు. ఈసందర్భంగా సోమవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న క్యాంపు కార్యాలయం ముందు డప్పుల చప్పుల మధ్య జైనథ్ మండల నాయకులు, కార్యకర్తలు తమ సంబరాల్ని జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో జైనథ్ ఎంపీపీ మాదిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం యాదవ్‌లతో పాటు జైనథ్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**-సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలి**

**-ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాగం శ్రీకాంత్, మిట్టపల్లి తిరుపతి**

**-మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా**

*నస్పూర్, ప్రభాతవార్త*



రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎసఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాగం శ్రీకాంత్, మిట్టపల్లి తిరుపతి అన్నారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 5177 కోట్ల రూపాయల విద్యార్థుల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయి తక్షణమే విడుదల చేయాలని, పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలన్నారు. మన ఊరు మన బడి పథకాన్ని అన్ని పాఠశాలకు వర్తింప జేయాలని, అద్దె భవనాల్లో కొన సాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించా లన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించా లని కోరారు. మంచిర్యాల జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ మాళవిక, జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, జిల్లా కమిటీ సభ్యులు ఈదునూరి అభినవ్, నస్పూర్ మండల సహాయ కార్యదర్శి పల్లవేణి రాకేష్, గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసమే అభయ అప్లికేషన్

*మందమర్రి, ప్రభాతవార్త*



మందమర్రి పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వ ర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, అభయ యాప్ పై అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్య క్రమంకి మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అభయ యాప్ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా మహిళ రక్షణకై, ఆధునిక సాంకేతికను ఉపయోగిస్తూ మీ భద్రత మీ లక్ష్యం అనే నినాదంతో అభయ మొబైల్ అప్లికేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అప్లికేషన్‌ను మహిళలు ప్రయాణికులు, గృహిణులు, ఉపయోగించుకోవాలని అన్నారు. మహిళలు సురక్షితంగా పూర్తి రక్షణతో ప్రయాణించేందుకు ఈ యాప్‌ను ఆవిష్కరించడం జరిగిందని ఆపద సమయంలో ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకునే జరిగే ప్రమాదాలను వివరించవచ్చని అన్నారు. దీనిని క్యూఆర్ కోడ్‌తో కూడిన యూనిట్ నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున మందమర్రి పట్టణంలో ఉన్నటువంటి అన్ని ఆటోలు క్యూఆర్ కోడ్‌తో కూడినటు వంటి యూనిక్ నెంబర్ కలిగి ఉండాలి అని సూచించడం జరిగింది. అదేవిధంగా ఆటో డ్రైవర్లు బాధ్యతా యుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణి కులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని సూచించారు. ఖకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్‌ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణి కులతో సత్ప్రవర్తనతో మెలగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సిఐ కోరారు, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణి కులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్‌లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది 300 మంది ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

## సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలి

**-ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. తలమడుగు మండలంలోని ఝరి గ్రామానికి చెందిన కాశీరం గేడల కొనుగోలుకు రుణం మంజూరు చేయాలన్నారు. ఉట్నూర్ మండలంలోని లక్కెట్టిపేట గ్రామానికి చెందిన అనసూయ తనకు ఆశ్రమ పాఠశాలలో ప్రవేశ కల్పించాలని అర్జీ సమర్పించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఏడీ యంహెచ్ఓ కుమ్ర బాలు, ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్ఓ సందీప్, జేడీఎం నాగభూషణం, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ పాల్గొన్నారు.

## జిల్లాలో లక్కీడ్రా ద్వారా 27 వైన్ షాపుల కేటాయింపు

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి , ప్రభాతవార్త :*



జిల్లాలో లక్కీ డ్రా ద్వారా 27 వైన్ షాపులను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమీషనర్ నరసింహారెడ్డితో కలిసి దరఖాస్తుదారుల సమక్షంలో వైన్ షాపులు కేటాయింపు కొరకు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32 వైన్ షాపులకు గాను 27 వైన్ షాపులను కేటాయించడం జరిగిందని, కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా పద్ధతిన పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, అబ్కారి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోబా దర్శనానికి
# పోటెత్తిన జనం

**- భక్తులతో కిక్కిరిసిన నాగోబా ఆలయం**

**- మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో వేడుకలు**

**- పోలీసులతో భారీ బందోబస్తు**

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఆదివాసీ ఆరాధ్య దైవంగా భావించే నాగోబా దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. సోమవారం నాగుల పంచమి కావడంతో నాగోబా దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు పోటెత్తారు. మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కులమత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజల నాగోబా దర్శనానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు ప్రత్యేకంగా తయారు చేసిన పుట్నాలు, పేలాలు, పాలు, పాయసంలతో నైవేద్యంగా సమర్పించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాగోబా ఆలయ చైర్మన్ మెస్రం తుకారం దగ్గర ఉండి ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ వేడుకలు సందర్భంగా మిని జాతర నిర్వహించారు. ఈమేరకు పదుల సంఖ్యలో దుకాణాలు స్టాలు, రంగుల రత్నాలు భక్తులకు ఆకట్టుకున్నాయి. కేస్లాపూర్ నాగోబా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలను ఉట్నూర్ డీఎస్పీ నాగేంద్ర, సీఐ ప్రేమ్‌కుమార్, ఎస్సై డి సునీల్ ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం నాగోబా దర్శనానికి వచ్చే భక్తులకు మెస్రం వంశీయులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి ఆచారం ప్రకారం జొన్న గుటాక్కను టేకు చెట్టు ఆకులతో భక్తులకు వడ్డించారు.

**పోలీసులతో భారీ బందోబస్తు...**

నాగుల పంచమి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 60 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్యే సీటు కేటాయింపుపై హర్షం

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



2023 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవలక్ష్మిని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కేటాయించడం పై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద జడ్పీ చైర్మన్ కోవలక్ష్మికి ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన నేపథ్యంలో నాయకులు పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, ప్రజా ప్రతినిధులు, నాయకులు భీమేష్, సాలాం, అహ్మద్, సుదాకర్, నిస్సార్, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*

2023 సార్వత్రిక ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేరు కోనప్పని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రకటించడంతో సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్‌నగర్, సిర్పూర్ , కౌటాల, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, దహెగాం, బెజ్జూర్ మండలాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు బాణాసంచా పేలుస్తూ స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మా పై నమ్మకంతో సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేరు కోనప్పని ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.